పాల ఉత్పత్తిదారులకు బహుమతుల పంపిణీ



విశాలాంధ్ర-మేడికొండూరు : మండలంలోని భీమినేనివారి పాలెం గ్రామంలోని సంగం డెయిరీ ఆధ్వర్యంలో నడిచే పాల ఉత్పత్తిదారుల సహకార సంఘంలో ఆదివారం ఉత్పత్తి దారులకు నూతన సంవత్సర కానుకగా ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రెసిడెంట్ గంగా శ్రీనివా సరావు మాట్లాడుతూ ఉత్పత్తిదారులు తాము పోసిన పాలకు ప్రోత్సా హకంగా సొసైటీ ఆధ్వర్యంలో పాల కేన్లను బహుమతులుగా ఇచ్చినట్లు తెలిపారు. మొక్కజొన్న నాటుకునే పాడి రైతులకు 100 శాతం రాయితీతో మొక్కజొన్నలను పంపిణీ చేసినట్లు శ్రీనివాసరావు తెలిపారు. పాల ఉత్పత్తిదారులతోపాటు కొనుగోలుదారులకు మిఠాయిలతోపాటు నూతన సంవత్సర క్యాలెండర్లను బహుమతిగా పంపిణీ చేశారు.

మున్సిపల్ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

విశాలాంధ్ర-తాడేపల్లి : మున్సిపల్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంటు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారం 6వ రోజుకు చేరుకుంది. తాడేపల్లి పట్టణం, రూరల్ గ్రామాల్లో ఉన్న కార్మికులు ఉదయం నుంచి సమ్మె చేసి పట్టణంలోని మున్సిపల్ జోనల్ కార్యాలయం సమ్మె శిబిరం వద్దకు చేరుకుని పెద్దఎత్తున నిరసన తెలిపి అనంతరం నేతాజీ సెంటర్ వరకు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. సమ్మెకు ఏఐటీయూసీ నాయకులు తుడిమెల వెంటయ్య, సీపీఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, సీఐటీయూ నాయకులు కొట్టె కరుణాకరరావు, అడ్డగట్ల శౌరీ, భర్తులం మద్దతు తెలిపారు. ఈ సమ్మెకు సీఐటీయూ పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, కె.వెంగమ్మ, జి.కొండయ్య, ఎం.కామాక్షి, జె.రాంబాబు, వనమా షఫీష్, నాని తదితరులు నాయకత్వం వహించారు.

కొంగుపట్టిన అంగన్‌వాడీలు

విశాలాంధ్ర-తాడేపల్లి : అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు, రిటైర్డ్ బెనిఫిట్స్, పెన్షన్ తదితర సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న సమ్మె ఆదివారం 20వ రోజుకు చేరుకుంది. తాడేపల్లి మండలం కేంద్రం నులకపేట తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు సమ్మె శిబిరం వద్ద ముఖ్యమంత్రిని సమస్యలు పరిష్కరించాలని కొంగుపట్టి వేడుకున్నారు. ఈ సమ్మెకు ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) మంగళగిరి ప్రాజెక్ట్ గౌరవాధ్యక్షులు వేముల దుర్గారావు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు సరళ, తబితా, కిరణ్మయ్, మాణిక్యం, శ్రీదేవి, భవాని, సుజాత, లక్ష్మి, శోభా, వరలక్ష్మి, ఫాతిమా, మాధురి తదితరులు నాయకత్వం వహించారు.

ఎమ్మెల్యేగా పోటీకి అవకాశం కల్పించండి

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నుంచి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని వైసీపీ సీనియర్ నాయకులు ఏపీఎం మిషన్ చైర్మన్ జినుకూటి జాన్ బాబు కోరారు. శనివారం తాడేపల్లి ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ఆవిర్భావము నుంచి పార్టీ అభివృద్ధి కోసం క్రియాశీలకంగా పనిచేస్తూ యర్రగొండపాలెం నియోజకవర్గం యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెదారవీడు మండల పేద ప్రజలకు సేవలు అందించానని అన్నారు. నా సేవలను గుర్తించి యర్రగొండపాలెం శాసనసభ్యునిగా పోటీచేయుటకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కోరుతున్నానన్నారు. సీటు కేటాయిస్తే విజయం సాధించి జగన్‌కు అండగా నిలుస్తానని పేర్కొన్నారు.

అనాథాశ్రమంలో నూతన సంవత్సర వేడుకలు



విశాలాంధ్ర-గుంటూరు : వైఎస్సార్ ఇంటలెక్చువల్ ఫోరం, అవర్ స్టేట్ అవర్ లీడర్, చిల్డ్రన్స్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు జి.శాంత మూర్తి ఆధ్వర్యంలో తాడేపల్లి వడ్డేశ్వరంలోని అనాథాశ్రమంలో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతమూర్తి మాట్లాడుతూ 2024 సంవత్సర వేడుకలను అనాధ బాలబాలికల మధ్య జరుపుకోవడం సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. కొంతసేపు వారితో ముచ్చటించారు. వీరికి శ్రీహరి కోట అంతరిక్ష కేంద్ర సందర్శనకు ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు, చాకెట్లు పంపిణీ చేశారు.

డప్పు కళాకారుడి కుటుంబాన్ని పరామర్శ

విశాలాంధ్ర-తెనాలి : కొలకలూరు గ్రామానికి చెందిన ప్రముఖ డప్పు కళాకారులు బీసిపోగు రవి అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా రవి కుటుంబ సభ్యులను కళల కాణాచి సంస్థ సభ్యులు పరామర్శించారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ సాయి మాధవ్ బుజ్జా ఆదేశాల మేరకు సంస్థ తరుపున రూ.5 వేలు కుటుంబసభ్యుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, సంయుక్త కార్యదర్శి కొండముది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం

విశాలాంధ్ర-పొన్నూరు : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై అలుపెరగని పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. ఆదివారం పొన్నూరు టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రైతాంగ సమస్యలు, టిడ్కో గృహాలు, సాగు నీరు, మద్యం, అక్రమ మైనింగ్, సంక్షేమ పథకాల అక్రమాలపై ఉద్యమం చేపట్టామన్నారు. కేసులకు నెరవక ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

నూతన సంవత్సరంలో నూతన లక్ష్యాలకు చోటిద్దాం

విశాలాంధ్ర-గుంటూరు : నూతన సంవత్సరంలో నూతన లక్ష్యాలకు చోటు ఇవ్వా లని టీడీపీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ఒక ప్రకటనలో అన్నారు. సరికొత్త ఆలోచనలు, ఆశయాలతో ముందుకు సాగాలని సూచించారు. నగర ప్రజలకు 2024 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం అంటే కేవలం తేదీ మారటం కాదని మన ప్రగతిని సమీక్షించుకునే సమయమని, లక్ష్యసాధనకు పునరంకితం కావాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పార్టీ శ్రేణులకు పూర్తి స్థాయిలో అండగా ఉంటా: మంత్రి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైసీపీ బలోపేతానికి నిరంతరం కృషి చేసే పార్టీ శ్రేణులకు పూర్తి స్థాయిలో అండగా ఉంటానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వైసీపీ సమన్వ యకర్త విడదల రజిని అన్నారు. స్థానిక చంద్రమౌళి నగర్‌లో ఉన్న పశ్చిమ నియోజకవర్గ ప్రధాన కార్యాలయంలో 37, 38, 43, 43 డివిజన్ల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన గెలుపు కోసం దత్త పుత్రుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను నమ్ముకుంటే జగనన్న ప్రజలను మాత్రమే నమ్ముకున్నారని అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం చరిత్రలో తొలిసారి ఒక బీసీ మహిళను ఎన్నికల బరిలో సీఎం జగన్ నిలిపారని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలే గెలిపించుకొస్తారనే నమ్మకంతో తనను ఇక్కడకు పంపినట్లు తెలిపారు. జగనన్న నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత ప్రతి వైసీపీ కార్యకర్తపై ఉందని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు దక్కేలా చేసే బాధ్యత తాను తీసుకుంటానని మంత్రి చెప్పారు. అందరికీ నిరంతరం అందుబాటులో ఉంటానని, ఎవరికి ఏ కష్టం వచ్చినా.. నష్టం వచ్చిన తనను సంప్రదించాలని పేర్కొన్నారు. సోమవారం పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నేపథ్యంలో కార్యకర్తలందరూ తరలిరావాలని ఆమె కోరారు. ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉందని, వచ్చే ఎన్నికల్లో పార్టీ జెండాను ఎగురవేయడమే ధ్యేయంగా అందరూ కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గ పరిశీలకులు, జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ లాలుపురం రాము పార్టీ శ్రేణు లకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆనం సంజీవరెడ్డి, బండ్లమూడి రోజారాని, బోగిసం శిరీష ప్రసాద్, బత్తుల దేవానంద్, గనిక ఝాన్సీ పాల్గొన్నారు.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె



విశాలాంధ్ర-మంగళగిరి : మున్సిపల్ కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె ఆదివారం నాటికి ఆరవ రోజుకు చేరింది. సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ఎస్ చంగయ్యా మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని విమర్శించారు. కార్పొరేషన్ విలీన గ్రామాల పారిశుద్ధ్య కార్మికులకు రూ.21 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ, యూనియన్ నాయకులు కె.ఏసు, ఎస్.నాగేశ్వరరావు, ఎస్.అంజి బాబు, పి.శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ డైనందని, కాలమాని ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్(ఎస్టీయూ) డైనందిని, గుంటూరు జిల్లా శాఖ ఎస్టీయూ క్యాలెండర్‌లను నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు కృష్ణదేవరాయలు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎస్టీయూ డైరీ చాలా ఆకర్షణీయంగా ఉన్నదని, డైరీలోని అంశాలు చాలా ఉపయోగ కరంగా ఉన్నాయని కొనియాడారు. అదే విధంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం లోను, పాఠశాలల విద్య అభివృద్ధిలోనూ ఎస్టీయూ తనదైన శైలిలో తన పాత్ర పోషిస్తున్నదని అన్నారు. అదేవిధంగా అభివృద్ధి పథంలో ఇంకా ముందుండాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల తాను సంధానకర్తగా ఉండి సమస్య పరిష్కార దిశగా పాటుపడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు సిహెచ్ జోసఫ్ సుధీర్ బాబు, గుంటూరు జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు, ప్రధాన కార్యదర్శి డీకే సుబ్బారెడ్డి, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు వాసిమల్ల ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

20వ రోజుకు చేరిన అంగన్‌వాడీల దీక్షలు

విశాలాంధ్ర-తాడికొండ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు తాడికొండ పోలీస్ స్టేషన్ సమీపంలో చేస్తున్న దీక్ష ఆదివారానికి 20వ రోజుకు చేరింది. కాలయాపన చేయకుండా సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. తాము 20 రోజులుగా దీక్షలు చేస్తున్న ప్రభుత్వంలో చలనం లేకపోవడం విశేషం అన్నారు. ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి చేశారు. కోకో ఆట ఆడి నిరసన తెలిపారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఐటీయూ నాయకులు ఎడ్లపాటి గాంధీ రామ్మోహన్రావు, రైతు సంఘ నాయకులు చింతల భాస్కరరావు పాల్గొన్నారు.

గిరిజనులను నట్టేట ముంచిన వైసీపీ

విశాలాంధ్ర-తాడికొండ : వైసీపీ ప్రభుత్వం గిరిజనులను నట్టేట ముంచిందని తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడ రామకృష్ణ ఆదివారం ఆరోపించారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు అలవి కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏమి చేసిందో చెప్పాలని సవాల్ విసిరారు. ఇంకెంతకాలం మోసపు మాటలతో కాలం వెళ్ళ తీస్తారంటూ మండిపడ్డారు. సైకిల్ ఎక్కేందుకు గిరిజనులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. 2024 ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వం తుడుచుపెట్టుకొని పోవటం ఖాయమని జోస్యం చెప్పారు.

ఉమ్మడి జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు : ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఎంపీపీ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, జిల్లా పరిషత్ కార్యాలయ అధికారులు, మండల అధికారులు, గ్రామ అధికారులు, ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజలకు జడ్పీ ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరం అందరి జీవితాలలో ఆనందాలు, సంతోషాలను తీసుకురావాలని ఆకాంక్షించారు.

ప్రజలకు ఎంపీ గల్లా శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్ : టీడీపీ గుంటూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్ 2024 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరంలో నూతన లక్ష్యాలకు చోటివ్వాలని, సరికొత్త ఆలోచనలు, ఆశయాలతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. మన ప్రగతిని సమీక్షించుకునే సమ యమని, లక్ష్య సాధనకు పునరంకితం కావాలని అన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని, ఆనందకర మైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ప్రణాళికతో ముందుకు సాగాలని.. ఏర్పరుచుకున్న లక్ష్యాలను వచ్చే ఏడాది నాటికి చేరుకునేలా శ్రమించాలని సూచించారు. పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు, నగర ప్రజలకు 2024 నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు ఎంపీ గల్లా జయదేవ్ తెలియజేశారు.

తెలుగు యువత పోరాటంతోనే శిల్పారామం ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్ : టీడీపీ తెలుగు యువత పోరాట ఫలితంగానే గుంటూరులో శిల్పారామం ప్రారంభోత్సవానికి నోచుకుందని గుంటజూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ అన్నారు. ఈ మేరకు ఆదివారం 2023 సంవత్సరంలో తెలుగు యువత విభాగం చేసిన పోరాటాల వల్ల జరిగిన మేలు..కదలికలపై చేస్తున్న సమీక్షలతో భాగంగా గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం ఇన్నర్‌రింగ్ రోడ్డులోని శిల్పారామం వద్ద సెల్ఫీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ యాదవ్, తెలుగు యువత టిడిపి నేతలు చెరుకుపల్లి నాగరాజు, కొల్ల నాగూర్, తెలుగు యువత నాయకులు శొంఠినేని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన అప్పిరెడ్డి



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రజలందరికీ నూతన సంవత్సరం సందర్భంగా ప్రభుత్వ విప్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో శుభా కాంక్షలు తెలియజేశారు. 2024లో కూడా ఇంటింటా ఆనందాలు, ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. అన్ని ప్రాంతాలు, అన్ని సామాజిక వర్గాలు సుస్థిరమైన అభివృద్ధి పథంలో ప్రయాణించేలా అహరహరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న ప్రభుత్వానికి, ప్రతి ఒక్కరికీ 2024 మరింత ప్రయోజనకరంగా ఉపకరించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆలోచనలకు అనుగుణంగా పేదరిక నిర్మూలనకు.. ప్రజల జీవన ప్రమాణాల మెరుగుకు దోహదం చేయాలని అభిలషించారు.

వచ్చేది చంద్రబాబు ప్రజా పాలనే

విశాలాంధ్ర-తాడికొండ : 2024 నూతన సంవత్సరంలో ప్రజా పాలనే వస్తుందని మేడా రామకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో ఏపీ ప్రజలు తెలుగుదేశం పార్టీకే పట్టం కడతారని చంద్రబాబుని మరల ముఖ్యమంత్రిని చేస్తారని రామన్న రాజ్యం వస్తుందని మేడా రామకృష్ణ అన్నారు. జగన్ రెడ్డి ఒక్క ఛాన్స్ అని మాయమాటలు చెప్పి నమ్మిచ్చి అబద్దాల హామీలతో ఓట్లు వేయించుకొని గెలిచాక ఏపీ ప్రజలను మరిచిపోయి నట్టేట ముంచారన్నారు. ఈసారి నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. ఏపీ ప్రజలు తమ తప్పు తెలుసుకొని ఎన్నికల కోసం సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యంగా మా గిరిజన బిడ్డలకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. గిరిజనులకు ఇచ్చింది గోరంతా బయట చెప్పుకునేది కొండంతన్నారు. గిరిజనులకు చేసింది ఏమీ లేదని అన్నారు. గిరిజన అభివృద్ధి లేదు.. జాబ్ క్యాలెండర్ లేదు.. సంక్షేమ పథకాలు లేవు.. రుణాలు లేవని అన్నారు. గడిచిన నాలుగున్నర ఏళ్లలో కాలం గడుపుతూ గిరిజనులను తుంగలో తొక్కారన్నారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయలపై గిరిజన నాయకులు ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. కొత్త ఏడాదిలో ఖచ్చితంగా టీడీపీ ప్రభుత్వమే వస్తుందన్నారు. ఆనాడు రామరాజ్యంలో రాముడు ప్రజల కష్టలు తీర్చడానికి వచ్చాడు మరల ఏపీ ప్రజల కష్టలు తీర్చడానికి చంద్రబాబు వస్తారని ప్రజలు ఎదురు చూస్తున్నారని మేడా రామకృష్ణ అన్నారు.

గుంటూరు పార్లమెంట్ సీటు ముస్లింలకు కేటాయించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక చంద్రమౌళి నగర్ 7వ లైనులో ఉన్న లాల్ వజీర్ కార్యాలయంలో గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్.అబ్దుల్ గని అధ్యక్షతన టీడీపీ మైనార్టీ సెల్ కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా యువగళం పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేసినందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను అభినందిస్తూ తీర్మానం చేశారు. అనంతరం గుంటూరు పార్లమెంట్‌లోని ఏడు నియోజకవర్గాల్లో రాబోయే ఎన్నికలలో ముస్లింల పాత్రపై కార్యవర్గ సమావర్గ సమావేశంలో చర్చించారు. రాబోయే ఎన్నికల్లో ముస్లింలకు ఎక్కువ శాతం సీట్లు ఇవ్వాలని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబును కోరుతూ తీర్మానం చేశారు. గుంటూరు పార్లమెంట్ పరిధిలో మూడు లక్షల, ముప్పై వేలు మైనార్టీ ఓటు బ్యాంక్ ఉందని, ఈ నేపథ్యంలో గుంటూరు పార్లమెంట్ సీటు ముస్లింలకు కేటాయించాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో గుంటూరు పార్లమెంట్ మైనార్టీ కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్.లాల్ వజీర్, షేక్.చిన్న బాజీ, షేక్.బాజీ మాష్టార్, మహ్మద్ మోసిన్, కాలేషా, జాన్ సైదా, ఫారుక్ అహ్మద్, జిలాని, మహమ్మద్ బాష, రఫి, మస్తాన్ వలి, సిలార్, షేఖాదుర్ బాషా, ఇలాహి, ఖాదర్ వలి, జానీ తదితరులు ఉన్నారు.

ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి

విశాలాంధ్ర-పొన్నూరు : సమగ్ర శిక్ష గుంటూరు జిల్లా అన్ని విభాగాల ఉద్యోగుల డిమాండ్స్ సమగ్ర శిక్ష గుంటూరు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న అన్ని విభాగాల ఉద్యోగుల డిమాం డ్స్‌ను పరిష్కరించాలని ప్రభుత్వానికి విన్నవించుకునట జరిగింది. ఈ సందర్భంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉన్నటువంటి ఉన్నతాధికారులకు, ప్రభుత్వ పెద్దలకు తమరి ద్వారా డిమాం డ్‌లను పరిష్కరించాలని వారు కోరారు. సమగ్ర శిక్షలోని అన్ని విభాగాల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షలోని ప్రతీ ఉద్యోగికి హెచ్‌ఆర్ పాలసీ అమలు పరచాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారము సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, పార్ట్ టైం ఇన్స్ట్రక్చర్స్ అందరిని ఫుల్ టైం ఉద్యోగులు, ఒకేషనల్ టీచర్స్‌గా పరిగణించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షలోని అన్ని విభాగాల ఉద్యోగులకు వేతనంతో కూడిన మెడికల్ లీవులు, మహిళా ఉద్యోగినులకు చైల్డ్ కేర్ లివ్స్ మంజూరు చేయాలని కోరారు. కారుణ్య నియామకాలు చేపట్టి మరణించిన ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలని, గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.20 లక్షలు అమలు చేయాలని అన్నారు.

అన్నార్తులకు సెలూన్ సేవలు..దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఎవరూ లేని అన్నార్తులకు సెలూన్ సేవలతో పాటు నూతన వస్త్ర బహూకరణ పంపిణీ చేయడం వారి జీవితాల్లో వెలుగులు తేవడమేనని గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ అన్నారు. స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ దేవరపల్లి కొండలరావు(డీకే)ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం జీజీహెచ్ సమీపంలో ఉన్న అన్నార్తులకు షవరం చేసి నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ నిరుపేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ డీకే చేస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ముఖ్యంగా గంగిరెద్దులు, చెంచులు, గోండులు, యానాదులకు చేస్తున్న సేవల అనిర్వచనీయమని ప్రశంసించారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ విభాగం రిటైర్డ్ డీఐజీ ఎస్.బాలస్వామి మాట్లాడుతూ నేటి సమాజంలో సేవలు చేయడం అరుదని, ఇలాంటి పరిస్థితుల్లో కొండలరావు రోడ్డుపై అడ్రస్సు లేనివాళ్ళకు షవరాలు చేయించి నూతన వస్త్రాలు పంపిణీ చేయడం గొప్ప విషయమని అన్నారు. జీజీహెచ్ ఉద్యోగి మద్దు ప్రేమజ్యోతి బాబు, డాక్టర్ చంద్ర, ఎస్సై రమేష్, మహమ్మద్ ఖాసీం, గోవింద్ ఉన్నారు.

అవయవదానంతో ఇతరుల జీవితాల్లో వెలుగులు

ఆర్థోపెడిక్ వైద్యులు డా॥రమణ యశస్వి



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అవయవదానం చేయడం వలన ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపొచ్చని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ రమణ యశస్వి అన్నారు. స్థానిక దాక్షిణ్య సంస్థలో మానవతా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేత్ర, అవయవ, శరీరదాన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో స్పెయిన్ దేశం అవయవ శరీరదానాలలో అగ్రభాగాన ఉందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఎలాంటి వ్యయం లేకుండా 80 సంవత్సరాల వరకు అవయవాలను దానం చేయవచ్చని, బ్రెయిన్ డెత్ జరగగానే 6గంటల లోపు నేత్ర, గుండె దానాలను 12గంటల లోపు, ఊపిరితిత్తుల దానాలను 24గంటల లోపు, కాలేయ దానాన్ని 48 గంటల లోపు దానం చేయవచ్చన్నారు. అవయవదాన ప్రక్రియను ఆరోగ్యశ్రీ కిందకు తీసుకొస్తే సత్ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ప్రాణం పోయిన తరువాత కూడా జీవించగలమని, ఇతరులకు ఉపయోగపడగల మని స్పష్టం చేశారు. రవాణా జాయింట్ కమిషనర్ డాక్టర్ బి.శ్రీకృష్ణవేణి మాట్లాడుతూ గతంలో మూడు రకాల అంగవైకల్యాలు మాత్రమే ఉండేవని, నేడు 22 రకాల అంగవైకల్యాలకు విస్తరించిందని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. యువత మాధక ద్రవ్యాలకు లోనై యాక్సిడెంట్లకు గుర వుతున్నారని, మన దే శంలో అవయవ దానా లు తక్కువ స్థాయిలో జరుగుతుండటం బాధకరమేనన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రతి 10 లక్షల మంది జనాభాలో 0.65 మంది మాత్రమే అవయవదానం చేస్తున్నారని, ప్రతి సంవత్సరం రెండు లక్షమల కిడ్నీల దాతల అవసరం ఉండగా కేవలం 8వేల కిడ్నీ దాతలు మాత్రమే ముందు కు వస్తున్నట్లు చెప్పారు. మానవతా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్ మాట్లాడుతూ మానవతా బహుముఖ కార్యక్రమాల ద్వారా గుంటూరులో పేద ప్రజలకు తోడ్పాటును అదిస్తుందన్నారు. 50 మంది మానవతా సభ్యులు నేత్ర అవయవ శరీర దానాలకు ముందుకు రావడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దాక్షిణ్య సంస్థ వ్యవస్థాపకులు టీవీ రావు, పూతోట విమల కుమారి, డాక్టర్ సుస్మిత, వర్ర సుబ్రహ్మణ్యం, సాయిరాం తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

విశాలాంధ్ర పుస్తక మహోత్సవం మరో వారం పొడిగింపు: డీజీఎం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విశాలాంధ్ర పుస్తక మహోత్సవంలో భాగంగా గుంటూరు లాడ్జిసెంటర్‌లోని ఏఎల్ బీఈడీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 'పుస్తక ప్రదర్శనను' మరో వారం రోజులు పాటు పొడిగించినట్లు విశాలాంధ్ర విజ్ఞాన సమితి డిప్యూటీ జనరల్ మేనేజర్ టీఎంఆర్ నాయుడు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. డిశంబర్ 31వ తేదీతో పుస్తక ప్రదర్శన ముగియాల్సి ఉండగా పుస్తక ప్రియుల కోరిక మేరకు మరో వారం రోజులు పాటు పొడిగించినట్లు తెలిపారు. ఈ పుస్తక ప్రదర్శనలో కొత్త పుస్తకాలు ఉంటాయని, ఫిలాసఫీ నుంచి ఫిక్షన్ వరకు అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ సదావకాశాన్ని పుస్తక ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నవీన పాఠశాల విద్యా సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-గుంటూరు : నాలుగు దశాబ్దాల క్రితం నగరానికి అత్యంత మారుమూల ప్రాంతంలో పాఠశాలను స్థాపించి పేద మధ్యతరగతి వర్గాల పిల్లలకు విద్యా బోధనతో వేలాది మంది కుటుంబాలను తీర్చిదిద్దిన నవీన పాఠశాల యాజమాన్యం విద్యా సేవలు ఎంతైనా ప్రశంసనీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల విద్య పరీక్షల విభాగం డైరెక్టర్ దేవానంద రెడ్డి అన్నారు. స్థానిక నగరాలు నవీన పాఠశాల 44వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డైరెక్టర్ దేవానంద రెడ్డి మాట్లాడుతూ విద్యా బోధనలలో వినూత్న మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. మార్పులకు అనుగుణంగా విద్యార్థులను బోధనతో పాటు కంప్యూటర్, ఇంగ్లీషు, క్రీడలు సాంస్కృతిక అంశాలలో ప్రాధాన్యతనివ్వాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన చైర్మన్ ఏరువ చిన్నపరెడ్డి మాట్లాడుతూ బోధనలో రాజీ పడకుండా విద్యార్థుల సమగ్ర వికాసానికి దశాబ్దాలుగా కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు వెండి పథకాలు బహుకరించారు. బాలబాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల కో చైర్మన్ వై.చిన్నమ్మ, ప్రధానోపాధ్యాయులు వై.నవీన్ రెడ్డి, మాధవి, ఆనంద రెడ్డి సునీత, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవత డైరీ ఆవిష్కరణ



విశాలాంధ్ర, తెనాలి : మానవత సర్వసభ్య సమావేశం ఏఎస్ఎన్ కాలేజీ లైబ్రరీ హాల్లో ఆదివారం జరిగింది. సమావేశానికి సంస్థ చైర్మన్ కొలసాని రాంచంద్ అధ్యక్షత వహించారు. కో-చైర్మ న్ డా.డి.శారద మాట్లాడుతూ మానవత ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నా మన్నారు. గ్రామాల్లో కూడా శారద చారిటబుల్ ట్రస్ట్ పేరుతో సేవా కార్యమ్రాలను చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో అందరికి ఏదో ఒక సహాయ సహకారం అందించాలన్న తలంపుతో నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యారంగం, కళాశాల అధ్యాపకుల హక్కుల కోసం కృషి చేసిన తుమ్మల రంగారావు, 97 సంవత్సరాల వయస్సులో ఆదిలిటిక్స్‌లో రాణిస్తున్న జొన్నలగడ్డ నారాయణమూర్తి, రచయిత, బాల సాహితీవేత్త, జర్నలిస్ట్ అబ్దుల్ హకీంజాని, ఆధ్యాత్మిక ప్రవచకురాలు నాగభైరవ గంగాపార్వతిలను సన్మానించారు. వ్యవస్థాపకులు రామ చంద్రారెడ్డి మెసేజ్‌తో నూతన సంవత్సర మానవత డైరీలను డా.శారద ఆవిష్కరించారు. సన్మానితులు వారికి జరిగిన పురస్కారానికి బదులుగా కృతజ్ఞతలు తెలిపారు. మానవత డైరీలను సమావేశానికి హాజరైన అందరికి బహుకరించారు. కె.కళ్యాని, టి.శ్రీనివాసబాబు, ఓంకార్ ప్రసాద్, సోమయ్యశాస్త్రి, సత్యనారాయణ, సాంబశివరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అచ్యుత సాంబశివరావు ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా ఎన్నికైన అచ్యుత సాంబశివ రావు ప్రమాణ స్వీకారం ఆది వారం శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థాన ప్రాంగ ణంలో జరిగింది. ఆయనతోపాటు సెక్రటరీగా భాస్కరుని ప్రసాద్, ట్రజరర్‌గా మువ్వల శ్రీనివాసరావుగుప్త, ఉపాధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ వారికి అభినందనలు తెలియజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధికారమేష్, మాలేపాటి హరిప్రసాద్, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, వెంకట్రావు, హరేరాం, కిశోర్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి సహాయం

విశాలాంధ్ర, తెనాలి : శనివారం కొలకలూరుకు చెందిన దప్పు కళాకారుడు బి.రవి మృతిచెందిన కుటుంబానికి కళలకాణాచి, తెనాలి ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థికసహాయం అందజేశారు. సంస్థ అధ్యక్షులు డా.సాయిమాధవ్ బుజ్జా ఆదేశానుసారం ప్రధాన కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, సంయుక్త కార్యదర్శి కొండముది రమేష్ పాల్గొనిసంతాపం తెలిపారు

బహిరంగ ప్రకటన

నాక్లయింటు గుంటూరు జిల్లా, మంగళగిరి (మం), చినకాకాని గ్రామ పద్మశాలీ వీధి, డోర్ నెం.2-71/ఏరు కాపురస్తులు గోలి వెంకటేశ్వర్ల గారి కుమారుడు గోలి హనుమంతరావు గారి సంజాయిషి పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా,గుంటూరు జిల్లా, మంగళగిరి(మం), మంగళగిరి సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, చినకాకాని పంచాయతీ ఏరియాలో చేరిన గ్రామ డి.నెం.37-1 నందు 294 ప్లాటు నెంబరును నాక్లయింటు 39/1990రు రిజిష్టర్డు వీలునామా ద్వారా పొంది, తదాది నాక్లయింటు పూర్తి స్వాధీన సంపూర్ణ అనుభవ హక్కు భుక్తములో వుండి యున్నది. నా క్లయింటుకు పూర్తి హక్కులు కలిగిన సదరు దిగువ షెడ్యూలు దాఖలా ప్లాటును మంగళగిరి సబ్‌రిజిస్ట్రారు వారి ఆఫీసులో నా క్లయింటుకు సమ్మతి లేకుండా మరియు ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా దస్తావేజు నెం.72/1993రుతో రిజిస్ట్రేషన్ చేయబడిన ప్లాటు ఫోర్జరీ రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లుగా కృష్ణాజిల్లా, విజయవాడ టౌన్ వాస్తవ్యులు చీదెళ్ళ ప్రసన్నాంజనేయులు, దేసు గుర్నాథం గార్ల వలన తెలియవచ్చినది. వీరిద్దరు మా యింటికి వచ్చి స్వయముగా వారే తెలియపర్చినారు. సదరు ఫోర్జరీ చేసిన రిజిస్ట్రేషన్ చెల్లదని తెలియజేయుచూ, సదరు ప్లాటునకు సంబంధించి జరువు క్రయవిక్రయాలకు నాక్లయింటు బాధ్యుడు కాజాలదని, సదరు ప్లాటుపై జరుగు లావాదేవీలు అన్నియు చెల్లనేరవని తెలియజేయుచూ, అట్టివారిపై చట్ట రీత్యా సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది.

షెడ్యూలు: గుంటూరు డి॥, మంగళగిరి సబ్-డి॥ యిలాకా, చినకాకాని గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన, చినకాకాని గ్రామం 12వ బ్లాకు సమీపమున గల చినకాకాని గ్రామ డి.నెం.37/1ఏరు దాఖలా ప్లాటు నెం.294రుగా గల చ.గ.268.2లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు.**తూర్పు:** చేకూరి వెంకటసుబ్బయ్య గారి భూమి హద్దు(అ.34లు), **దక్షిణం:**ప్లాటు నెం.295 ఆస్తిహద్దు(అ.71లు), **పడమర:** అ.33లు వెడల్పు గల జాయింటు రోడ్డు (అ.34లు),**ఉత్తరం:**ప్లాటు నెం.293ఎ(అ.71లు). ఈహద్దుల మధ్య చ.గ.268-2లు లేక చ.మీ.225-28లు శేరీ మెరక ఖాళీ నివేశనస్థలం మాత్రం.

గాదె బ్రహ్మేంద్రారెడ్డి, అడ్వకేట్, మంగళగిరి. సెల్: 9866013629.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు గుంటూరు జిల్లా, మంగళగిరి (మం), చినకాకాని గ్రామ పద్మశాలీ వీధి, డోర్ నెం.2-71/ఏరు కాపురస్తులు గోలి వెంకటేశ్వర్ల గారి కుమారుడు గోలి హనుమంతరావు గారి సంజాయిషి పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా,గుంటూరు జిల్లా, మంగళగిరి (మం), మంగళగిరి సబ్ రిజిష్ట్రారు వారి యిలాకా, చినకాకాని పంచాయతీ ఏరియాలో చేరిన గ్రామ డి.నెం.37-1 నందు 294-ఎ ప్లాటు నెంబరును నాక్లయింటు 39/1990రు రిజిష్టర్డు వీలునామా ద్వారా పొంది, తదాది నాక్లయింటు పూర్తి స్వాధీన సంపూర్ణ అనుభవ హక్కు భుక్తములో వుండి యున్నది. నా క్లయింటుకు పూర్తి హక్కులు కలిగిన సదరు దిగువ షెడ్యూలు దాఖలా ప్లాటును మంగళగిరి సబ్‌రిజిస్ట్రారు వారి ఆఫీసులో నా క్లయింటుకు సమ్మతి లేకుండా మరియు ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా దస్తావేజు నెం.73/1993రుతో రిజిస్ట్రేషన్ చేయబడిన ప్లాటు ఫోర్జరీ రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లుగా కృష్ణాజిల్లా, విజయవాడ టౌన్ వాస్తవ్యులు చీదెళ్ళ ప్రసన్నాంజనేయులు, దేసు గుర్నాథం గార్ల వలన తెలియవచ్చినది. వీరిద్దరు మా యింటికి వచ్చి స్వయముగా వారే తెలియపర్చినారు. సదరు ఫోర్జరీ చేసిన రిజిస్ట్రేషన్ చెల్లదని తెలియజేయుచూ, సదరు ప్లాటునకు సంబంధించి జరువు క్రయవిక్రయాలకు నాక్లయింటు బాధ్యుడు కాజాలదని, సదరు ప్లాటుపై జరుగు లావాదేవీలు అన్నియు చెల్లనేరవని తెలియజేయుచూ, అట్టివారిపై చట్ట రీత్యా సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది.

షెడ్యూలు: గుంటూరు డి॥, మంగళగిరి సబ్-డి॥ యిలాకా, చినకాకాని గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన, చినకాకాని గ్రామం 12వ బ్లాకు సమీపమున గల చినకాకాని గ్రామ డి.నెం.37/1వ లెటరు, య.8-68 సెంట్లు మింజుమలె నాక్లయింటుకు పూర్తి హక్కులు కలిగిన య.0.54 సెంట్లలో ప్లాటు నెం.293-ఎరుకు హద్దులు. **తూర్పు:** చేకూరి వెంకటసుబ్బయ్య గారి భూమి హద్దు(అ.34లు), **దక్షిణం:** దేసు నాగరమేష్ గారి భూమి ప్లాటు నెం.294 (అ.71లు), **పడమర:**అ.33లు వెడల్పు గల జాయింటు రోడ్డు (అ.34లు),**ఉత్తరం:** ఈ అద్దగిరి సీతారామయ్య గారి ప్లాటు నెం.239(అ.71లు). ఈహద్దుల మధ్య చ.గ.268-2లు లేక చ.మీ.225-28లు శేరీ మెరక ఖాళీ నివేశనస్థలం మాత్రం.

గాదె బ్రహ్మేంద్రారెడ్డి, అడ్వకేట్, మంగళగిరి. సెల్: 9866013629.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

సర్పంచ్ మృతి బాధాకరం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండల కేంద్రమైన రొంపిచర్ల సర్పంచ్ కొమ్ము నాగేశ్వరరావు(61) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. కొద్ది నెలల క్రితం ఆయన ఇంటి సమీపంలో గల విద్యుత్ స్తంభం ఎక్కి విద్యుత్ మరమ్మతు పనులు చేస్తుండగా దురదృష్టవశాత్తు క్రింద పడి తలకు తీవ్రగాయాలు కావటం వలన కోమాలోకి వెళ్లారు. అప్పటినుంచి హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గ్రామంలో గల బీసీ కాలనీలో తన ఇంటి ముందు ఉన్న నాగేశ్వరరావు పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సర్పంచ్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన సంవత్సరములోపు నాగేశ్వరరావు గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ విధంగా మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు పదాల చక్రారెడ్డి, గెల్లి చిన కోటిరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ కురుగంటి శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు పచ్చవ రవీంద్ర బాబు, గుండాల వెంకటేష్, గోపు నాగిరెడ్డి, గెల్లి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాచవరంలో అరవిందబాబు పర్యటన

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలోని మాచవరం గ్రామంలో ఆదివారం నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు పర్యటించారు. ఆ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన గ్రామ మాజీ సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకులు పోతిరెడ్డి కృష్ణారెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అర విందబాబు మాట్లాడుతూ ఈ గ్రామంలో టీడీపీకి వెన్నెముకగా ఉండి, పార్టీ అభివృద్ధికి, గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన కృష్ణారెడ్డి మృతి బాధాకరమన్నారు. గ్రామ సర్పంచ్‌గా గ్రామానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన మృతి టీడీపీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ నాయకులు పులిమి రామిరెడ్డి, కొల్లి బ్రహ్మయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు పులుకూరి జగ్గయ్య, టీడీపీ మండల నాయకులు యాంపాటి కోటిరెడ్డి, గాడిపర్తి సురేష్, పోతిరెడ్డి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-అమరావతి : మండల పరిధిలోని జూపూడి గ్రామానికి చెందిన వైసీపీకి చెందిన ఐదు కుటుంబాల వారు పెదకూరపాడు మాజీ శాసన సభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రానున్నదని ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేయడానికి సిద్ధంగా ఉందని కొమ్మాలపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధులకు భోజనం, పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: ఏనుగుపాలెం రోడ్డు రైల్వేస్టేషన్ గేటు వద్ద గల నిరాశ్రయులైన వృద్ధశయంలో ఎం.ఎల్. ఫౌండేషన్ అధ్యక్షుడు గుద్దేటి చందు అధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ సీనియర్ నాయకులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు పాల్గొని వృద్ధులకు భోజనం, పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ వృద్ధులతో ప్రేమతో మెలగాలని తెలిపారు. వారిని ఘనంగా దుశ్శాలువలతో సత్కరించారు. అలానే ఫౌండేషన్ అధ్యక్షుడు చందును అభినందిస్తూ నిర్వాహకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి వెంకటరత్నం, గుడివాడ గురునాథం, గంట బాష, నాగూర్ బాష, గంట ఇబ్రహీం ఎం.ఎల్. ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

బూసికి నివాళి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సీనియర్ న్యాయవాది, ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు బూసి సుబ్బారావు ఆరవ వర్ధంతి సందర్భంగా బార్ అసోసియేషన్ హాల్‌లో ఆయనకు బార్ సభ్యులు ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. సీనియర్ కమ్యూనిస్ట్ నాయకులు బూసి కృష్ణారావు కుమారుడు సుబ్బారావు విద్యార్థి దశలో ఎస్ఎఫ్‌లో రాష్ట్ర భాద్యతలతో పనిచేశారు. వర్ధంతి సందర్భంగా న్యాయవాదులు నరిశెట్టి వేణుగోపాల్, జై భీమ్ రావు భారత్ పార్టీ(జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్, బార్ అధ్యక్షులు మరూరి లింగారెడ్డి, సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పట్టణంలోని స్టూడెంట్ యూనియన్ ఫర్ నేషన్ సభ్యులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఆదరణ అనాధ వృద్ధుల శరణాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తరువాత చలి తీవ్రత వల్ల ఇబ్బందిపడుతున్న పట్టణంలోని బస్సు స్టేషన్, రైల్వే స్టేషన్ సమీపంలో గల వృద్ధులకు, అనాధలకు దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాకర్ల సాయికుమార్, పెరుమాళ్ళ మణికుమార్, పులిపాటి కుమార్ పాల్గొన్నారు.

ఆనందరావుకు నివాళి

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని చావుపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, గ్రామ సర్పంచ్ చిలకా ఆనందరావు అనారోగ్యముతో మరణించినారు. ఆదివారం ఆయన సంస్మరణ కార్యక్రమంలో పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు పాల్గొని ఆనందరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేక్ కట్ చేసిన బ్రహ్మారెడ్డి

విశాలాంధ్ర- కారంపూడి: స్థానిక టీడీపీ కార్యాలయం నందు మాచర్ల నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆదివారం నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కారంపూడి, ఒప్పిచర్ల, పెదకొమగుండ్ల, పేటసన్నెగండ్ల నూతన సంవత్సర క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు.

డ్రైన్లు నిర్మాణం చేపట్టాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లిలో డ్రైన్లు నిర్మాణం చేపట్టాలని సీపీఎం తాడేపల్లి మండల సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఎం నాయకులతో కలిసి, గ్రామంలో రోడ్డు వెడల్పు పేరుతో పగలగొట్టిన రోడ్లను ఆయన పరిశీలించారు.

ఎమ్మెల్యే ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి: సీపీఐ

విశాలాంధ్ర-వినుకొండ: అంగన్వాడీల సమ్మెపై సానుభూతి ప్రకటించిన వారిపై నియంతృత్వ దుర్భాషలాడిన ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు కాస్త ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందని సీపీఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము హెచ్చరించారు. ఆదివారం పట్టణంలోని శివయ్య స్తూపం సెంటర్‌లో ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు వినుకొండలోని సమ్మె దీక్షా శిబిరంలో ఉన్న అంగన్వాడీలకు మద్దతు తెలియజేశారు. అంతకు ముందు రోజే శాసనసభ్యుని ఇంటి వద్ద జరిగిన ఘర్షణల నేపథ్యం తెలుసుకొని ఎమ్మెల్యే ఆ విధంగా ప్రవర్తించి ఉండకూడదని ఇది చాలా దురదృష్టం అని వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయవలసిన శాసనసభ్యులు వారిపై వారికి అండగా ఉన్న ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు హనుమంత్ రెడ్డి మారుతి వరప్రసాద్‌లపై దురుసుగా ప్రవర్తించి దుర్భాషలాడడాన్ని ఖండించిన నేపథ్యంలో ఈ జరిగిన సంఘటనపై సీఐటీయూ జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు పిడుగురాళ్ల, సత్తెనపల్లి, మాచర్ల తదితర ప్రాంతాల్లో అంగన్వాడీలు సమ్మె చేస్తున్న సెంటర్లలో సీఐటీయూ నాయకత్వంలో ప్రజా సంఘాలు, అంగన్వాడీలు బ్రహ్మనాయుడు దిష్టిబొమ్మ తగల పెట్టారని, ఇదంతా ముప్పాళ్ళ నాగేశ్వరరావు చేశాడని మరుసటి రోజు జరిగిన ప్రెస్ మీట్‌లో బ్రహ్మనాయుడు నోటికి వచ్చినట్లు మాట్లాడారని పేర్కొన్నారు. అలా మేమూ మాట్లాడగలమని నిజాయితీ గల కమ్యూనిస్టులుగా మాకు ఉండే నైతిక విలువలు దిగజారుతాయని వారన్నారు. ఆ మరుసటి రోజే బ్రహ్మనాయుడు కళ్యాణమండపం వద్ద ముప్పాళ్ళ నాగేశ్వరరావు దిష్టిబొమ్మను తగలేశారని తెలిసిందని. ఎమ్మెల్యే తన అనుచరుల చేత ఈ విధంగా చేయించడం నీతిమాలిన చర్యని అందుకే మేము ప్రతి చర్యగా ఎమ్మెల్యే దిష్టిబొమ్మను తగలవేయడం జరిగిందని ప్రతీకార చర్యలకు పూనుకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు బి.సాగర్‌బాబు, పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, ఎ.పవన్ కుమార్, రామారావు, పేరుపోగు మార్కు, విద్యార్థి యువజన సంఘాల నాయకులు పులి శశి కుమార్, అఖిల్ బాబు, పి.వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్, కె.మల్లికార్జున రావు, నలబోతుల శ్రీను, నాగమల్లేశ్వరి, సోడాల సాంబయ్య, జల్లి వెంకటేశ్వర్లు, శ్రీను, కృపారావు, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విజయవంతానికి సహకరించాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : కార్మికులు ఐక్యంగా సమ్మెను విజయవంతం చేయాలని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ చెప్పారు. జనవరి మూడో తేదీ మున్సిపల్ కార్మికుల సమ్మె నేపథ్యంలో ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ చిలకలూరిపేటశాఖ ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయంలో సమ్మె సన్నాహక సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకప్పుడు కార్మికులే దైవం కన్నా మిన్న అని కీర్తించిన పాలకులు నేడు వారి న్యాయమైన సమస్యలు తీర్చటానికి ముందుకు రావటం లేదన్నారు. రాష్ట్రంలోని వివిధ మునిసిపల్ కార్పొరేషన్, పంచాయతీలలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, పర్మినెంట్, పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కార్మికులు, స్కూల్ స్వీపర్లు, డ్రైవర్లు, టాయిలెట్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. పర్మినెంట్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికుల జీపీఎఫ్ ఖాతాలు సాంకేతిక సమస్యలు అంటూ ప్రభుత్వం వాయిదాలు వేయకుండా సత్వరం చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్లు విధులలో మరణిస్తే రూ.30 లక్షలు ప్రమాదం జరిగితే రూ.10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. న్యాయమైన మున్సిపల్ కార్మికుల సమస్యల సాధన కోసం చేస్తున్న సమ్మెకు ప్రజా సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీలు మద్దతు పలకాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కోమరగిరి చెంచయ్య, కార్యదర్శి యోగయ్య, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు పేలూరి రామారావు, దాసరి వరహాలు, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆవుల పోతురాజు, పెద్ద నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బొల్లా దిష్టిబొమ్మ దహనం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ప్రజాప్రతినిధిగా ఉండిన నాయకుడు ప్రజల సమస్యలపై కనీసం అవగాహన కలిగి ఉండాలని, సమస్యలను పరిష్కరించే క్రమంలో చిత్తశుద్ధి కలిగి ఉండాలని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ చెప్పారు. అంగన్‌వాడీలకు మద్దతుగా వారి రాష్ట్రశాఖ పిలుపు మేరకు వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అమానుషంగా వ్యవహరించి, దుర్భాషలాడిన విషయం విదితమే. ఈ విషయంపై సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావుపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా పట్టణంలోని నరసరావుపేట సెంటర్‌లో ఆదివారం ఎమ్మెల్యే బ్రహ్మనాయడు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సుబ్బాయమ్మ మాట్లాడుతూ ముప్పాళ్ల నాగేశ్వరరావుపై అనుచిత వ్యాఖ్యలు చేసి అహంకారంగా మాట్లాడిన ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు. శాసనసభ్యుడిగా ఆయన అంత దూరహంకారంగా ప్రవర్తించడం సభ్యసమాజం సిగ్గుపడుతోందని, ప్రజలందరూ చర్చించుకుని నవ్వుకుంటున్నారని ఆయన ఎద్దేవాచేశారు. చేతనైతే అంగన్‌వాడీల సమస్య పరిష్కారానికి పూనుకోవాలని, అహంకారంతో అంగన్‌వాడీలను ఇబ్బందులు పాలు చేయడానికి ప్రయత్నిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు పేలూరి రామారావు, దాసరి వరహాలు, ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, నాయకులు భగత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

20వ రోజుకు అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర-వినుకొండ: అంగన్‌వాడీ సమ్మె ఆదివారానికి 20వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా శిబిరం వద్ద ఆటపాట కార్యక్రమంలో భాగంగా కర్నూలు గుంటూరు రహదారిపై అంగన్వాడి సమ్మెకు మద్దతుగా కార్యకర్తలు కుర్చీలాటలు నిర్వహించారు. ఆదివారం సమ్మెకు మద్దతుగా ఎస్టీయు పల్నాడు జిల్లా ఏపీ ప్రధాన కార్యదర్శి చంద్రజిత్తు యాదవ్, ఈ.రామకోటయ్య, పల్నాడు జిల్లా కార్యదర్శి ఎం.మరియదాసు, అదనపు జిల్లా కార్యదర్శి ప్రకాష్ హాజరై మాకు మద్దతు తెలియజేశారు. రామకోటయ్య, మాట్లాడుతూ ఆడవాళ్లు ఇల్లు వాకిలి కుటుంబం వదిలి 20 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం ఇంతవరకు స్పందించకపోవడం దారుణం అన్నారు. చంద్రజిత్తు యాదవ్ మాట్లాడుతూ పిల్లలను ఇంట్లో భరించడం కష్టం అలాంటిది 25 మందిని భరించడం అని అలాంటిది వాళ్లకు కనీస వేతనం 26 వేల జీతం ఇవ్వడం న్యాయం అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా కోశాధికారి ఏ ఎల్ ప్రసన్నకుమారి సెక్టార్ లీడర్లు మున్ని, పి. ఉమాశంకరి, నాగజ్యోతి, ఏసు మాణిక్యం, హరిత, జి. పద్మ పాల్గొని నిరసన తెలిపారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర-అచ్చంపేట : రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని, నీళ్లు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మలపాటి శ్రీధర్ అన్నారు. ఆది వారం అచ్చంపేటలో టీడీపీ నాయకుడు వెనిగళ్ళ కోటయ్య ఇంటి వద్ద విలేకరులతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం కళ్ళుండి చూడలేని కబోదిగా మారిం దన్నారు. రైతాంగం అనేక కష్టనష్టాలు ఎదుర్కొంటూ అప్పుల్లో కూరుకుపోయారని అన్నారు. కాటన్ కార్పొరేషన్ ద్వారా పత్తిని కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుందని తెలిపారు. దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తుందన్నారు. రైతులపై ప్రేమ లేదని రైతులను, విద్యార్థులను దగా చేసింది జగన్‌మోహన్ రెడ్డి అని విమర్శించారు. నేనున్నాను, నేను కన్నాను అంటూ ఆర్భాటంగా ప్రకటిస్తూ రైతాంగానికి మేలు చేస్తాడని ఆశించారని, కానీ అందరి ఆశలు అడియాశలు అయ్యాయని అన్నారు. అంగన్‌వాడీ వ్యవస్థ, పారిశుధ్య కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాబోవు ఎన్నికల్లో వార్ వన్ సైడ్ అవుతుందని కొమ్మాలపాటి శ్రీధర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, బత్తుల శ్రీనివాసరావు, వెనిగండ్ల కోటయ్య, మొక్కపాటి గిరిబాబు, తిరువాయిపాటి ఆంజనేయులు, షేక్ కాసుల, పోన్నేకంటి రవి, చల్ల అనుపమ, పసుపులేటి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొల్లా నోరు అదుపులో పెట్టుకోవాలి: సీపీఐ

విశాలాంధ్ర-పెదకూరపాడు : సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావుపై అనుచిత వ్యాఖ్యలు చేసి అహంకారంగా మాట్లాడిన విను కొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నోరు అదుపులో పెట్టుకోవాలని పెదకూరపాడు నియోజవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు శాంతియుతంగా సమ్మె నిర్వహిస్తుంటే అంగన్‌వాడీలకు మద్దతు తెలిపిన ముప్పాళ్ల నాగేశ్వరరావుపై అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు అన్నారు. బొల్లా బ్రహ్మనాయుడు దిష్టిబొమ్మలు ముప్పాళ్ల నాగేశ్వరరావు ఎలాంటి సంబంధం లేదని అలాంటి నాయకుడుపై బొల్లా బ్రహ్మనాయుడు సిగ్గు లేకుండా ఎమ్మెల్యే అని మరచిపోయి వ్యక్తిగతంగా, కావాలని బొల్లా బ్రహ్మనాయుడు అహంకారమైన మాటలు మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొని ఉండాలని బ్రహ్మనాయుడుని హెచ్చరించారు. అనంతరం బొల్లా బ్రహ్మనాయుడు దిష్టిబొమ్మను మండల పరిధిలోని 75 తాళ్లూరులో తగలబెట్టి సీపీఐ జిందాబాద్... డౌన్ డౌన్ బ్రహ్మనాయుడు అంటూ నినాదాలు చేశారు. సీపీఐ నాయకులు సిహెచ్ పానయ్య, దొడ్డరాజు గురువులు, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

ముప్పాళ్ళకు క్షమాపణ చెప్పాలి...

విశాలాంధ్ర-కారంపూడి : సీపీఐ సీనియర్ నేత కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావుపై వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేసిన వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణ చెప్పాలని, లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం శ్రీనివాస్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అవినీతికి తావు లేకుండా నిబద్ధతతో పని చేసే పార్టీ సిపిఐ అని అన్నారు. ఎక్కడ అవినీతి జరిగినా, న్యాయం కోసం పేదల పక్షాన ప్రాణాలు ఫణంగా పెట్టి పోరాడటమే సిపిఐ లక్ష్యమన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని అర్జించే మీకు, కమ్యూనిస్టు ఉద్యమకారులపై అనుచిత వ్యాఖ్యలు చేసే హక్కు ఎక్కడిదన్నారు. న్యాయం చేయాలంటూ అంగన్వాడీలు చేసే పోరాటం మీకు ఎందుకు మింగుడు పడటం లేదు అంటూ ఆయన ప్రశ్నించారు. భూకబ్జాలకు పాల్పడటం, పేద ప్రజలను అడ్డం పెట్టుకొని ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టించి కోట్లాది రూపాయలు సంపాదించిన సంగతి వాస్తవం కాదేమో ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు సమాధానం చెప్పాలన్నారు. మీరు చేస్తున్న అవినీతి అక్రమాలు వినుకొండ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసన్నారు. ఇప్పటికైనా సీపీఐ నాయకులపై మాట్లాడే ధోరణి మార్చుకోవాలని, భవిష్యత్తులో మీ తప్పిదాలపై సిపిఐ ఎండగడుతూనే ఉంటుందని మర్చిపోవద్దన్నారు. మా నాయకుడు ముప్పాళ్ళ నాగేశ్వరరావుకు క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి షేక్ సైదా, సహాయ కార్యదర్శులు మేకపోతు చిన కోటిరెడ్డి, కూరాకుల శివయ్య పాల్గొన్నారు.

ముప్పాళ్ళపై ఎమ్మెల్యే వ్యాఖ్యలు సరికాదు: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించా లని రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు మద్దతుగా వచ్చి మాట్లాడిన సీపీఐ రాష్ట్ర సహాయ కార్య దర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావుపై ఎమ్మెల్యే, తన అనుచరులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు, దిష్టిబొమ్మ దగ్ధం సంఘటన సరైన విధానం కాదని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజనేయులు ఆదివారం ఖండించారు. ఎమ్మెల్యేకి వినతిపత్రం కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీలు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఇంటి వద్దకు వస్తే వారిని రానివ్వకుండా పోలీసులు చేత అడ్డుకొని, అంగన్వాడీలు, కార్మిక సంఘ నాయకుల పట్ల దురుసుగా వ్యవహరించి దుర్భాషలాడి ఘర్షణ వాతావరణం సృష్టించిన ఎమ్మెల్యే తీరును ఖండించిన వారిపై తన అనుచరులతో దిష్టిబొమ్మలు దగ్ధం చేయించడం ఎమ్మెల్యేకి తగదని, న్యాయమైన పోరాటాలకు మద్దతిస్తే అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేస్తున్న దౌర్జన్యం అప్రజాస్వామికమన్నారు. వినుకొండలో ఎమ్మెల్యే వ్యవహరిస్తున్న తీరును ప్రజాస్వామిక వాదులు అందరూ ఖండించాలని ఆయన కోరారు. అంగన్వాడీల పోరాటానికి, వారి పండగ నిలుస్తున్న ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలకు టిడిపి మద్దతుగా నిలుస్తుందని ఆయన తెలిపారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు..

నూతన సంవత్సరం 2024 లోకి అడుగుపెడుతున్న సందర్భంగా పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు వినుకొండ నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆయన కోరారు.

జనం గుండెల్లో జగన్

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : గత ప్రభుత్వాల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అర్హులైన ప్రతిఒక్కరికి పారదర్శక సంక్షేమం అందించి, పేదల గుండెల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గూడు కట్టుకున్నారని మంత్రి అంబటి రాంబాబు స్పష్టంచేశారు. నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన రూరల్ మండలం ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశానికి రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు అధ్యక్షత వహించారు. మంత్రి అంబటి మాట్లాడుతూ జనవరి 3వ తేదీ నుంచి 6వ తేదీ వరకు గ్రామ, వార్డు స్థాయిలో, జనవరి 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మండల, మున్సిపాలిటీ స్థాయిలో, జనవరి 12న నియోజకవర్గ స్థాయిలో పెద్దఎత్తున ముగ్గుల పోటీలు నిర్వహించనున్నామన్నారు. 2024 సంక్రాంతి ముగ్గులపోటీల్లో 10 వేల మందికి పైగా పాల్గొనే అవకాశం ఉందన్నారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి లభిస్తుందన్నారు. అలాగే ప్రతిభ చూపిన మహిళలకు గ్రామస్థాయిలో రూ.3 వేలు, మండల స్థాయిలో రూ.25 వేలు, నియోజకవర్గస్థాయిలో రూ.2 లక్షలు, ద్వితీయ బహుమతి గ్రామస్థాయిలో రూ.2 వేలు, మండలంలో రూ.15 వేలు, నియోజకవర్గంలో రూ.1 లక్ష, మూడో బహుమతిగా గ్రామంలో రూ.1 వెయ్యి, మండలంలో రూ.10 వేలు, నియోజకవర్గంలో రూ.50 వేలు, నాలుగో బహుమతిగా గ్రామస్థాయిలో రూ.500లు, మండలంలో రూ.5 వేలు, నియోజకవర్గంలో రూ.25 వేలు, ఐదో బహుమతిని కన్సోలేషన్ రూపంలో ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ నాయకులు పక్కాల సూరిబాబు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, కట్టా సాంబయ్య, జేసీఎస్ ఇన్‌చార్జ్ బొంతు కోటిరెడ్డి, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలక జైపాల్, ధూళిపాళ్ల సొసైటీ చైర్మన్ నలబోతు శివన్నారాయణ, పసుమర్తి అప్పారావు, కాల్వపల్లి కోటిరెడ్డి, సంకటి సాంసంన్, నందిగామ యలమంద తదితరులు ఉన్నారు.

దళితులపై అమర్యాదగా ప్రవర్తించరాదు

విశాలాంధ్ర-దుర్గి : దళితుల పట్ల ఇతరులు అమర్యాదగా ప్రవర్తించ కూడదని తహశీల్దార్ జి.రమేష్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన దుర్గిలోని జంగాలకాలనీలో శనివారం రాత్రి పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పౌరహక్కులు, విధులు గురించి తెలియజేశారు. దళితులను హేళనగా మాట్లాడినా, ఊరిమిచూసిన చట్టపరమైన చర్యలకు గురవుతారని, ఒకరికొకరు సోదరభావతంతో కలిసిమెలిసి ఉండాలని సూచించారు. కాలనీవాసులు నీటి సౌకర్యం, ఇండ్ల స్థలాలు, ఇంటి లోన్లు కావాలని తహశీల్దార్ దృష్టికి తెచ్చారు. మీ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసు కెళ్లాతామని చెప్పారు. హౌసింగ్ ఏఈ ఇస్తేరురాణి, ఇన్‌చార్జ్ ఆర్ఐ జీరయ్య, వీఆర్వో తగరం కోటేశ్వరరావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

వైసీపీతోనే ముస్లిం మైనారిటీలకు అభివృద్ధి

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముస్లిం మైనార్టీ సామాజిక వర్గాన్ని రిజర్వేషన్లు కల్పిస్తే ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అంతకు మించిన రాజకీయ సముచిత స్థానం కల్పించారని వైసీపీకి మనం అండగా ఉండాల్సిన అవసరం ఉందని వక్ఫ్ బోర్డు మైనార్టీ జోనల్ ఇన్‌చార్జ్ ఎస్‌కే హిమామ్ హుస్సేన్ స్పష్టంచేశారు. ఆదివారం నియోజవర్గ వైసీపీ కార్యాలయంలో జరిగిన ముస్లిం మైనార్టీ నేతల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ యువ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనలో ముస్లిం మైనార్టీలపై వేధింపులు లేకుండా సముచిత గౌరవాన్ని అందిస్తున్నారన్నారు. నియామక పదవుల్లోనూ మనకు అవసరమైన స్థానం కల్పిస్తున్నారని గుర్తుచేశారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సహకారంతో ఈద్గా ప్రహరీ గోడకు నిధులు సమీకరించుకోవటం, రూ.కోట్ల విలువైన స్థలాన్ని మసీదుకు సేకరించుకోవడం జరిగిందన్నారు. అక్కడ జగన్‌మోహన్ రెడ్డికి, ఇక్కడ అంబటికి అండగా ఉందామని అని పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్, పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, వైసీపీ సోషల్ మీడియా పల్నాడు జిల్లా కోకన్వీనర్ ఎస్‌కే జానీ, యూనస్, నాగూరు భాష, హుస్సేన్, గని, సలీం, అబ్దుల్ రెహమాన్, సుభాని, ఖలీల్ ముక్తార్ ఉన్నారు.

కెనాల్స్ వర్కర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పీడబ్ల్యూడీ వర్క్ షాప్స్ అండ్ కెనాల్స్ వర్కర్స్ యూనియన్ 2024 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను సత్తెనపల్లి డివిజన్ ఎన్ఎస్ కెనాల్స్ ఆఫీస్ ఆవరణలో ఉన్న డివిజన్ యూనియన్ కమిటీ ఆఫీసులో యూనియన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ ఈ యూనియన్ 60 సంవత్సరాలుగా కెనాల్స్ ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్న సంఘం అని తెలిపారు. నాగార్జునసాగర్ రైట్ కెనాల్ ఖాళీగా ఉన్న వర్క్ ఇన్‌స్పెక్టర్, లస్కర్, కార్యాలయ సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని లేనిపక్షంలో పోరాట నిర్వహిస్తామని రంగయ్య తెలిపారు. డివిజన్ కమిటీ గౌరవాధ్యక్షులు, స్థానిక న్యాయవాది నరిశెట్టి వేణుగోపాల్ మాట్లాడారు. యూనియన్ కేంద్ర కమిటీ కార్యదర్శి కంభాల శ్రీనివాస్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సత్తెనపల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పి.యిర్మీయా, ఏఐటీయూసీ సత్తెనపల్లి పట్టణ అధ్యక్షులు డీఆర్ మస్తాన్, ఏఐటీయూసీ నాయకులు షేక్ మహబూబ్, నర్రా కోటేశ్వరరావు, ఏ.రమేష్, ఐ.సూరిబాబు, టి.శ్రీనివాసరావు, షేక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠపురంలో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర-అమరావతి : ప్రజా సమస్యల పరిష్కా రమే లక్ష్యంగా పెదకూర పాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు గ్రామాల్లో పర్యటిస్తున్నారు. అమరావతి మండలం వైకుంఠపురంలో పర్యటించిన ఆయన ఎస్సీ కాలనీ, బీసీ కాలనీతో పాటు గ్రామంలో పర్యటించారు. తొలుత గ్రామం లో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని సతీసమేతంగా దర్శిం చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారానికి అవసరమైన సూచనలు అందజేశారు. సంబం ధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రధానంగా గ్రామంలో వీధి దీపాలు, డ్రైనేజి సమస్యపై ప్రజలు ఎక్కువగా ఫిర్యాదులు చేశారు. గ్రామంలో వెంటనే వీధి దీపాల సమస్య లేకుండా చేయాలని విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు. గ్రామంలో డ్రైనేజి రిపేర్లు, కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ నిర్మాణానికి అంచనాలు వెంటనే తయారు చేసి తనకు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు తన దృష్టికి తెచ్చిన సమస్యలు వీలైనంత త్వరలో పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు పిన్నెల్లి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-దుర్గి : ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల ప్రజానీకానికి ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఉల్లాసంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : అంజి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌కి ముఖ్యఅతిథులుగా హాజరైన డీఎస్పీ ఆదినారాయణ, హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. నిర్వాహకులలో ఒకరైన నంబూరు అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆంజనేయులు మా తోటి ఆటగాడని తను అకాలంగా మరణించటంతో ప్రతి సంవత్సరం అంజి గుర్తుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తామని ఈ సంవత్సరం మరింత ఘనంగా ఏర్పాటు చేశామన్నారు. ఎడీఎస్పీ ఆదినారాయణ మాట్లాడుతూ క్రికెట్ అనేది ఉత్సాహకరంగా ఆడుతున్న ఆటగా తెలియజేశారు. ప్రతిఒక్కరూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఆడాలని సూచించారు. హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పేద క్రీడాకారులకు కిట్లు, టీ షర్ట్ పంపిణీ చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మచ్చ తిరుపతిరావు, క్రాంతి కిరణ్, ఉపాసి రవి కొండలు, నవీన్ కుమార్, అఖిల్, అల్తాఫ్, శాంతి కిరణ్, అంజి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె సికింద్రాబాద్‌కు హాల్ట్ కల్పించండి

విశాలాంధ్ర-పెదకూరపాడు : పెదకూరపాడు నియోజకవర్గ కేంద్రంలో రేపల్లె సికింద్రాబాద్ గతంలో హాల్ టికెట్ ఉండేదని ప్రస్తుతం పెదకూరపాడులో ఆగటం లేదని స్థానిక ప్రజలు షేక్ రఫీ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వినతిపత్రం అందించారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన అమరావతికి వెళ్లేందుకు భక్తులు ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. రేపల్లె సికింద్రాబాద్ పల్నాడు ఎక్స్‌ప్రెస్‌లో పెదకూరపాడు హాల్ట్ చేయాలని ఎంపీని కోరారు.

తెలుగు మహాసభలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-అద్దంకి : ఈనెల 5,6,7తేదీలలో రాజమండ్రిలో తలపెట్టిన అంతర్జాతీయ తెలుగు మహాసభలను జయప్రదం చేయాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి పిలుపునిచ్చారు. ఆదివారం అద్దంకిలో తెలుగు మహాసభలు -2024కు సంబంధించిన కరపత్రాలను సాహితీ మిత్రమండలి సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రమేవజయతే అనే నినాదంతో తెలుగుభాషా వైభ వాన్ని విశ్వవ్యాప్తం చేసే దిశగా మహాసభలు డా,కేశిరాజు శ్రీనివాస్, తెలుగుభాషాభిమాని చైతన్యరాజు నిర్వహణలో జనవరి 5,6,7తేదీలలో రాజమహేంద్రవరంలో శ్రీరాజరాజ నరేంద్రుని పట్టాభిషేక సహస్రాబ్ది నీరాజనంగా తెలుగు మహాసభలు జరుగుతున్నాయన్నారు. తెలుగు భాషలోని 25 ప్రక్రియలపై సదస్సులు, గ్రంథావిష్కరణలు, కళా ప్రదర్శనలు కన్నుల పండుగగా జరుగుతాయన్నారు. కార్యక్రమంలో లక్కరాజు చంద్రశేఖర్, పోలిరెడ్డి, చప్పిడి వీరయ్య, కుందా సుబ్బారావు, విశ్వమోహన్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో వేడుకలకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-అద్దంకి ; నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సింగరకొండ రోడ్డులో వైసీపీ అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త నూతనంగా ఏర్పాటు చేస్తున్న వైసీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. వేడుకలకు హాజరయ్యే వైసీపీ నాయకులు, కార్యకర్తలకు,అభిమానులకు పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాట్లు చేస్తున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి సోమవారం పార్టీ నూతన కార్యాలయంలో పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని కార్యాలయ నిర్వాహకులు తెలిపారు.

జనసేన బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-అద్దంకి ; నియోజకవర్గంలో జనసేన బలోపేతానికి కృషి చేయాలని జనసేన పార్టీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి ఈదర హరిబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఆదివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుల కమిటీ సమావేశం ఈదర హరిబాబు అధ్యక్షతన జరిగింది.పార్టీ బలోపేతంపై జనసైనికులకు ఈదర హరిబాబు పలు సూచనలు చేశారు. ఈసందర్భముగా నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు సాధు వెంకటేష్,జనసైనికులు గాదె రామాంజనేయులు,బత్తుల చందు,జిల్లా కార్యదర్శి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

విశాలాంధ్ర-అద్దంకి; నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు రానున్న రోజుల్లో అంతా మంచే జరగాలని, ఈనూతన సంవత్సరం రాష్ట్ర ప్రజలకు నూతనోత్సాహం, నూతన ఆలోచనలతో జనకంతక పాలనకు స్వస్థి పలికేందుకు మహిళలు, యువత నడుం బిగించి ముందుకు కదం తొక్కాలని అన్నారు. 2024లో ప్రజలంతా సుఖసంతోషాలతో , ఆయురారోగ్యాలతో అందరూ సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

నూతన భవనం ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని దేవాంగపురి పంచాయతీ పరిధిలోని అయోధ్య నగర్‌లో శుభోదయం చేనేత పారిశ్రామికుల సహ కార ఉత్పత్తి విక్రయ సంఘం నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చేనేత పరిశ్రమలో కార్మికులు పరస్పర సహకారంతో ఉత్పత్తి చేసే వస్త్రాలను సరసమైన ధరలకు విక్రయించి పురోగతిని సాధించాలని ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మునిసి పల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు,చేనేత జౌళీ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఉదయ్ కుమార్,మాచర్ల మోహన్ రావు, మేడా వెంకట్రావు, బండారుపల్లి హేమంత్ కుమార్, దేవన వీరనాగేశ్వరరావు, సజ్జ శ్రీనివాసరావు, కొలుకుల కుమార్,భూసం పుణ్యవతి, బాలసుబ్ర మణ్యం,తిరువీధుల సరస్వతి, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

విశాలాంధ్ర - వేమూరు : మండలం లోని జంపని గ్రామానికి చెందిన తెలుగు దేశంపార్టీ సానుభూతిపరురాలు మన్నె శ్రీలీల అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆదివారం మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు పరామర్శించారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు,పార్టీ నాయకులు షేక్ అనీఫ్,గవిని లక్ష్మీదుర్గ,వట్టిప్రోలు యోబు,రవి,వేల్పుల జయప్రకాష్, మన్నే పసి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో పండుగ జరగాలనే చీరల పంపిణీ

విశాలాంధ్ర - చీరాల : ప్రతి ఇంటిలో పండుగ జరగాలనే ఉద్దేశ్యంతో చీరల పంపిణీ చేస్తున్నామని ప్రజావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్మడి ఏసురత్నం అన్నారు. చీరాల మండలంలోని తోటవారిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని కృపానగర్‌లో పేదలకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి ఏసురత్నం, ఐక్య క్రిస్టియన్ జేఏసి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి రత్నప్రకాష్‌లు మాట్లాడుతూ క్రిస్టమస్,నూతన సంవత్సర సందర్భంగా ప్రతి ఇంటిలో పండుగ జరగాలని పేదలందరికి చీరలు పంపిణీ చేశామన్నారు.క్రీస్తు ప్రేమనేరిగి ఐక్యమత్యంతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అద్దేపల్లి గణపతికి టీడీపీ నుంచి పిలుపు

- నారా లోకేష్‌తో భేటీ
- ఎంపీ సీటుపై స్పష్టత

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల ఎంపీ సీటు ఆశిస్తున్న ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ అద్దేపల్లికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నుంచి పిలుపు వచ్చింది. గణపతితో సుమారు 30 నిమిషాల పాటు సుదీర్ఘంగా బాపట్ల పార్లమెంట్ సీటుపై చర్చించారు. బాపట్లలో పార్లమెంట్ సీటు తనకు కేటాయించాలని ఇప్పటికే ఏడు నియోజకవర్గాల్లో పర్యటనలు చేశానని లోకేష్‌కు గణపతి వివరించారు. బాపట్ల జిల్లాలో స్థానికుడు కావటంతో పాటు వృత్తి రీత్యా పోలీస్ కావటంతో గణపతి పార్లమెంట్‌లో ఉన్న ఓటర్లు మొగ్గు చూపే అవకాశం ఉంది. ఇప్పటి వరకు స్థానికేతరులకు మాత్రమే టికెట్ కేటాయించారు. చాలాకాలం తరువాత తొలిసారిగా స్థానికులకు ఇచ్చేం దుకు టీడీపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. జనవరిలో మరోసారి బేటీ తర్వాత గణపతి పేరు బహిరంగ ప్రక టన చేసే అవకాశం ఉంది. ఏదేమైన పోలీస్ శాఖ నుంచి గణపతి రాజకీయాల్లోకి రావటం చర్చనీయాంశంగా మారింది.

కొండయ్య నాయకత్వంలో టీడీపీ బలోపేతం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎం.ఎం కొండయ్య నాయకత్వంలో నియోజకవర్గంలో తెదేపా రోజురోజుకు బలోపేతం అవుతుంది. 2019లో తెదేపా నుండి శాసనసభ్యునిగా కరణం బలరామ కృష్ణమూర్తి వైకాపా అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్‌పై అధిక మెజారిటీతో విజయం సాధించారు.అనంతరం వైకాపా అధికారంలోకి రావడం,చీరాలలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల వలన కరణం బలరాం వైకాపాకు జై కొట్టడం, ఆయన కుమారుడు కరణం వెంకటేష్ నియోజకవర్గ వైకాపా ఇంఛార్జి కావడం వంటి పరిణామాలతో నియోజ కవర్గంలోని తెదేపా శ్రేణులు డీలా పడ్డాయి.ఈ పరిస్థి తుల్లో యడం బాలాజీని ఇంఛార్జిగా చంద్రబాబు నాయు డు నియమించినప్పటికీ పార్టీ శ్రేణులకు దశ, దిశ కొరవడింది.అనంతరం త్రిసభ్య కమిటీని నియమించినప్పటికీ పార్టీ శ్రేణులలో ఉత్సాహం రాలేదు.నిబద్ధత కలిగిన కార్యకర్తలు ఉండి సరియైన నాయకుడు లేక నిరుత్సాహంతో ఉన్న శ్రేణులకు ఎం.ఎం కొండయ్యను నియోజకవర్గ తెదేపా ఇంఛార్జిగా నియ మించడంతో స్థానిక నాయకులు, కార్యకర్తల్లో ఆనందో త్సాహాలు వెల్లివిరిశాయి.ఎన్నో అడ్డంకులు దాటుకుని తొలిసారి చీరాల వస్తున్న ఆయనకు శ్రేణులు వర్షంలో సైతం తడుస్తూ స్వాగతం పలికాయి.అప్పటి నుండి చీరాలలోనే నివాసం ఉంటూ పార్టీ శ్రేణులకు అండగా ఉంటామని భరోసాను కొండయ్య కల్పించారు.పార్టీ అధినాయకత్వం ఇచ్చిన పిలుపును అనుసరించి వివిధ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశారు.పట్టభ ద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయం సాధించడం కోసం విశేష కృషి చేశారు.ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నారా లోకేష్ నిర్వహించిన యువగళం పాద యాత్ర విజయవంతం కావడానికి కృషి చేసి లోకేష్ ప్రశం సలు అందుకున్నారు.ఆయన కుమారుడు,యువ నాయ కులు ఎం.గౌరీ అమర్‌నాథ్ వెనుక ఉండి పార్టీ పనులను చక్క పెట్టడంతో పాటు,భారీ ఎత్తున చేరికలు జరిగే విధంగా కృషి చేస్తున్నారు.ఎన్నికల సమయం సమీపిస్తుం డటంతో పార్టీలోని ఆశావహులు ఎన్నికలలో పోటీ చేయడానికి తమ వంతు కృషి చేస్తున్నప్పటికీ, కార్యకర్తలు కొండయ్య నాయకత్వానికి జై కొడుతున్నారు. అధిష్టానం ఆదేశాలను తప్పక పాటించే తెదేపా శ్రేణులు పార్టీని బలో ఎతం చేసిన కొండయ్య నాయకత్వంలో పని చేయడానికి ఉత్సాహం చూపడమే కాకుండా చీరాలలో గెలిచి చూపిస్తామనే విశ్వాసం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే కోన దంపతులకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి రమాదేవి దంపతులు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాబోవు ఏడాదిలో ప్రజలంతా సు:ఖ సంతోషాలతో జీవించాలని ప్రజలందరికీ మంచి జరగాలని కోరుతున్నామన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న పాలన కొనసాగాలంటే 2024లో జరిగే ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని కోరారు.

ఎస్టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - కొల్లూరు : ఎస్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ, క్యాలెండర్ ప్యాకెట్, డైరీ,వాల్ స్టిక్కర్లను ఎంఈఓ ఆఫీసులో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారి -2 జ్యోతి చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ మండలంలో ఉపాధ్యాయ సమస్యల పట్ల ఎస్టీయూ ఎనలేని కృషి చేస్తుందన్నారు. ఉపాధ్యాయ సంఘాలు బలోపేతం చేసుకుని అందరూ సహకరించి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ కొల్లూరు మండల శాఖ కార్యవర్గం బి. శ్రీనివాసరావు,జి.రాజేంద్ర కుమార్, కే నాగరాజు,బి సర్వోన్నత రావు, ఎస్.ఎజ్రా, రామ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు

పెండింగ్ బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర - చీరాల : ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పీఆర్సీ డిఏ బకాయిలు వెంటనే చెల్లించాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం రాత్రి చీరాల లో ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీస్లో ఎస్టీయు చీరాల పట్టణ,మండల శాఖల సర్వ సభ్య సమావేశం నిర్వహించి నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీలుగా ఎస్టీయు చీరాల పట్టణ శాఖ అధ్యక్షులుగా ఎస్ రమణరావు,ప్రధాన కార్యదర్శి గా జి ఎస్ రాజ్ కుమార్,ఆర్థిక కార్యదర్శిగా జీవి సుబ్బారెడ్డిని ఎన్నుకున్నారు. ఎస్టీయు చీరాల మండల అధ్యక్షులుగా ఎం ఏసురత్నం, ప్రధాన కార్యదర్శి గా టి వెంకటేశ్వర్లు,ఆర్థిక కార్యదర్శి గా ఎం రంగారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా బాధ్యులు పివి నాగరాజు,ఉదయశంకర్, సుభాని,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సునీత శుభాకాంక్షలు

విశాలాంధ్ర - చీరాల : 2024 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ,ప్రజా శ్రేయస్సును కాంక్షించే జననేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి చీరాల నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలని వైస్సార్సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు.వైస్సార్సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎమ్మెల్సీ పోతుల సునీత నూతన సంవత్సరం సందర్భంగా చీరాల నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వైస్సార్సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ,అన్ని ప్రాంతాలు,అన్ని సామాజిక వర్గాల సుస్థిరమైన అభివృద్ధి పథంలో ప్రయాణించేలా కృషి చేస్తున్న జగనన్న ప్రభుత్వానికి మరో మారు ప్రజలు 2024 ఎన్నికల్లో పట్టం కట్టాలని, చీరాల నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరికి 2024 లో దైవానుగ్రహం సంపూర్ణంగా లభించి సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ప్రజలందరూ సంతోషంగా ఉండాలి: వేగేశన



విశాలాంధ్ర - బాపట్ల : నూతన సంవత్సరంలో ప్రజలంతా సంతోషంగా ఉండాలని టీడీపీ ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ 2024వ సంవత్సరంలో కొత్త ప్రజాస్వామ్యం, కొత్త పాలన రావాలన్నారు. భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీ అని 2024 ఎన్నికల్లో ధర్మమే గెలిచే విధంగా పాడిపంటలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

బూసి సుబ్బారావు వర్ధంతి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : స్థానిక బార్ అసోసియేషన్ హాల్‌లో ఆదివారం దివంగత న్యాయవాది, కామ్రేడ్ బూసి సుబ్బారావు 6వ వర్ధంతి సభ నిర్వహించారు. ముందుగా బూసి సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి న్యాయవాదులు, బూసి సుబ్బారావు అభిమానులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది పక్కాల సూరిబాబు మాట్లాడుతూ బూసి సుబ్బారావు స్నేహశీలి, నిగర్వి, నమ్మిన సిద్ధాంతాల కోసం కడవరకు పేదల పక్షాన నిలబడిన వ్యక్తి అని, న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు, కోర్టు సిబ్బంది, క్లైంట్‌లతో కుటుంబ సభ్యుడిగా వ్యవహరించేవాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారూరి లింగారెడ్డి, సీనియర్ న్యాయవాదులు దాసరి జ్ఞానరాజు పాల్, ఇ.ఎల్లారెడ్డి, అంకాల వెంకటేశ్వర్లు, నరిశేటి వేణుగోపాల్, చలువాది చినసత్యనారాయణ, కళ్లెం వీరభాస్కర్ రెడ్డి, బగ్గి నరసింహారావు, బాల్ షైదా, గంగూరి అజయ్, కొల్లా వెంకటేశ్వరరావు, పూజల వెంకట కోటయ్య, ఎం.వేదాద్రి, కంబాల అనిల్, ఏడుకొండలు, జె.విజయ్ కుమార్, పాటిబండ్ల రవి, వీరయ్య, బాలకోటయ్య, ఎంవీఆర్‌లు, ప్రజా సంఘాల నాయకులు జిల్లెల్ల పాల్ రాజ్, కంబాల శ్రీనివాస్, కంబాల ఆనంద్, మంగళపురి నాగేశ్వరరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా ఖ్యాతి క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్రంలోని మిగతా జిల్లాల కంటే బాపట్ల జిల్లా ఎన్నో విశిష్టతలను సొంతం చేసుకుందని ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు తెలిపారు. బాపట్ల జిల్లా ఖ్యాతి పాకెట్ క్యాలెండర్‌ను ఆదివారం న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా జాతీయ స్థాయిలో అనేక రకాలుగా ఖ్యాతి పొందిందని ఆంధ్రుల చరిత్రకు బాపట్ల జిల్లా శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రం మొత్తం మీద తొలిగా చారిత్రక యుగంలోకి బాపట్ల జిల్లా ప్రవేశించిందన్నారు. తెలుగు పద్యానికి బాపట్ల జిల్లా పట్టం కట్టిందని ఆంధ్ర మహాభారతాన్ని గట్టెక్కించిందన్నారు. కవిత్రయంలో ఒకరైన ఎర్రాప్రగడను ఆస్థాన కవిగా బాపట్ల జిల్లా ఆదరించిందని గుర్తు చేశారు.తెలుగు తల్లికి పుట్టినిల్లుగా భాసిల్లుతుందని తెలుగు సాహిత్యం బాపట్ల జిల్లాలోనే ఓనమాలు దిద్దుకుందని తెలిపారు.ఆంధ్రోద్యమ పురిటిగడ్డగా బాపట్ల జిల్లా ఖ్యాతికెక్కిందన్నారు. బాషా ప్రయుక్త రాష్ట్ర వాదనకు బాపట్ల జిల్లా బీజం వేసిందని తెలిపారు. అదేవిదంగా రెండవ బుద్ధుడిగా ఖ్యాతి కెక్కిన ఆచార్య నాగార్జునుడు జన్మనిచ్చింది బాపట్ల జిల్లాలోనే కావటం విశేషం అన్నారు.

ఘనంగా కాగిత జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల : బహుజన సమాజ్‌పార్టీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు జన్మదిన వేడుకలు ఆయన స్వగ్రామం హైదరపేటలో ఆదివారం ఘనంగా జరిగాయి.పార్టీలకు అతీతంగా అన్నీ రాజకీయ పార్టీలు కాగిత కోటేశ్వరరావుకు పూలదండలు, బోకేలు, దృశాలువాలతో శుభాకాంక్షలు తెలిపారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతి దృశాలవాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కర్లపాలెం ఎంపీపీ యారం వనజ, మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశిరావు, టీడీపీ పార్లమెంట్ మహిళా నాయకురాలు పల్లం సరోజిని, వైసీపీ నాయకులు ఇనగలూరి మాల్యాద్రి, టీడీపీ నాయకులు పరీద్, బీఎస్పీ నాయకులు గూదే రాజారావు, కొచ్చర వినయ్‌రాజు, అఖండ పౌండేషన్ అధ్యక్షులు విన్నకోట శ్రీనివాసరావు,ఆట్ల బాలాజీరెడ్డి, పల్లం జీవన్,ప్రజా సంఘాలు, జర్నలిస్టు నేతలు కాగిత స్వగృహానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బాపట్ల, గుంటూరు,ప్రకాశం జిల్లాలోని బీఎస్పీ నాయకులు కాగత కోటేశ్వరరావుకు శుభాకంక్షలు తెలిపారు. రాబోవు కాలంలో ప్రజాసేవలో మరింతగా ముందుకు వెళ్లాలని పలువురు ఆకాంక్షించారు.

సమాజ మార్గదర్శకులు ఉపాధ్యాయులు

విశాలాంధ్ర - మార్టూరు : సమాజానికి, మానవతా విలువలు నడవడిక నేర్పి మార్గదర్శకులుగా నిలిచేది ఉపాధ్యాయులేనని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ నూతన సంవత్సరం 2024 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు విద్య బుద్ధులు నేర్పి జీవితంలో ప్రయోజకులుగా తీర్చిదిద్దే అవకాశం ఒక్క ఉపాధ్యాయులకే ఉందన్నారు. ఉపాధ్యాయులతో వైసిపి ప్రభుత్వం మద్యం షాపుల వద్ద ఉంచి వ్యాపారం చేసిందన్నారు. ఆది గురు ఉపాధ్యాయులను కించపరిచేలా వ్యవహరించిన ప్రభుత్వానికి బుద్ధి చెప్పక తప్పదన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల సుబ్బారావు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు..ఎమ్మెల్యే ఏలూరి స్పందిస్తూ తన శక్తి మేర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జిల్లా అధ్యక్షులు కే పిచ్చయ్య, గౌరవ అధ్యక్షులు కే మాధవరావు, కోశాధికారి ఎం నాగిరెడ్డి, నాయకులు ఓలేటి నాగేశ్వరరావు, కట్టా శ్రీనివాసరావు, కే వీరయ్య, జి గంగాధర్ రావు, సిహెచ్ రామానాయుడు, రాంబాబు, టి రవి దేవరాజు, కే గోపాల్ రాజు, యు తిరుమలేశ్వరరావు, మువ్వా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అధునాతన రాట్నాలు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మహిళలకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేనేతకు చేయూత పేరుతో అధునాతన నూలువడికే రాట్నాలను ఉచితంగా అందజేస్తున్నారని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య అన్నారు. చేనేతకు చేయూత కార్యక్రమంలో భాగంగా ఆరో విడతలో 10, 11, 21, 22, 27 వార్డులకు చెందిన 100 మంది చేనేత మహిళలకు శుక్రవారం మంగళగిరి పట్టణం రత్నాల చెరువులోని శ్రీ భావనాఋషి స్వామి వారి గుడి వద్ద పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు రాట్నాలు పంపిణీ చేశారు. రాట్నాలు అందుకున్న మహిళలు నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. నందం అబద్ధయ్య మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో టీడీపీ-జనసేన పొత్తుతో నారా లోకేష్ భారీ మేజార్టీతో గెలవబోతున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం నారా లోకేష్ 27 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, అధికారంలోకి రాగానే వీటితో పాటు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి అంగన్వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అంగ న్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ జి.నాగమల్లేశ్వ రమ్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక తాలూకా కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె ఆదివారం 20వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా నాగమల్లేశ్వరమ్మ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు రాష్ట్రంలో నిర్వహించిన సంకల్ప యాత్రలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే అంగన్వాడీలకు అధికంగా వేతనాలు చెల్లించడంతో పాటు వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాల గడిచిపోయినప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తప్పని పరిస్థితుల్లో నిరవధిక సమ్మె చేయవలసి వచ్చిందని 20 రోజులుగా సమ్మె చేస్తున్న తమ సమస్యల పట్ల ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సిగ్గుచేటని ఆమె ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని లేకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని నాగమల్లేశ్వరమ్మ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ నాయకులు భువన, గౌసియా, మోహన్ రాణి, ఝాన్సీరాణి, త్రివేణి, మోబిన, రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమ్మెకు ఏఐటీయూసీ మద్దతు

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం ముందు 12 రోజులుగా సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు జెల్డి భాగ్య శ్రీధర్ సంఘీభావం తెలిపి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ విద్యా శాఖ పరిధిలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కోరుతున్న న్యాయమైన డిమాండ్‌లైన సమగ్ర శిక్షా అభియాన్‌లో పనిచేస్తున్నటువంటి అన్ని విభాగాల ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలన్నారు.హెచ్.అర్ పాలసీ అమలు చేయడం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. పదవీ విరమణ వయసును పెంచడం వేతనంతో కూడిన మెడికల్ లీవ్‌ను మంజూరు చేయాలన్నారు. మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ సెలవులు మంజూరు చేసి ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించే విధంగా చూడటం వంటి వాటిని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించేంత వరకు సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పక్షాన ఏఐటియుసి పోరాడుతుందని తెలిపారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు : వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. ఇంటింటికి తెలుగుదేశం,మీ మాటే నా బాట, భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని ముత్తయిపాలెం పంచాయతీ, చింతావారిపాలెం గ్రామంలో పార్టీ నాయకులతో కలసి వెళ్లి పార్టీ విధి విధానాలు వివరిస్తూ మహిళలకు చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి,తన గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. ఈ సందర్భంగా నరేంద్రవర్మ మాట్లాడుతూ ఆర్టీసీలో ఉచిత ప్రయాణం,ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు ఇవ్వడం,ప్రతి నెల 1500లు ఆర్థిక సహాయం,ఇంట్లో ఎంత మంది పిల్లలు వున్నా అందరికి తల్లీ కి వందనం లాంటి కార్యక్రమాలు కేవలం మహిళల కష్టాలను చూసి చంద్రబాబు రూపొందించారన్నారు.తెదేపా అధికారంలోకి రాగానే చింతావారిపాలెం గ్రామంలో సిమెంట్ రోడ్డులు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి మీ సమస్యలు తీర్చే భాద్యత తనదన్నారు.సంపాదించుకున్న తర్వాత రాజకీయాల్లోకి వచ్చానని, అవినీతి అనేది నా జీవితంలో లేదని మీకు స్వచ్ఛమైన పాలన అందిస్తానన్నారు.రాబోయే ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ముందుకు వస్తున్నానని ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం నూతన సంవత్సరం క్యాలెండర్ ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకులు మురళీకృష్ణ రాజీనామా

విశాలాంధ్ర - వేమూరు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ

రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేమూరి మురళీకృష్ణ మరికొందరు వైసీపీ నాయకులు ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు.పార్టీలో సమన్వయం కొరబడడంతో తాము పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తమ రాజీనామాలను తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి గత పదేళ్లుగా పార్టీ కోసం పనిచేసిన తమను స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నాగార్జున విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల అనంతరం పార్టీలోకి వచ్చిన వారికి ప్రాధాన్యం ఇచ్చి మొదటి నుండి పార్టీని నమ్ముకున్న వారిని మోసం చేశారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ అధిష్టానం, స్థానిక మంత్రి నాగార్జున పార్టీ కార్యకర్తలను పూర్తిగా పక్కన పెట్టి పట్టించుకోకుండా పైరవీ కారులను పక్కన పెట్టుకొని పార్టీకి కష్టపడిన వారిపైన కూడా దాడులు చేయించారని విమర్శించారు.అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాలలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం కూడా అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందన్నారు. ఇటువంటి సందర్భాలలో పార్టీలో ఇమడలేక పార్టీ నుండి బయటికి వచ్చినట్లు వెల్లడించారు.అనుచరులతో చర్చించి తదుపరి కార్యచరణ ప్రకటిస్తామని వేమూరి మురళీకృష్ణ తెలిపారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు కస్తూరి బాబురావు,పంచాయతీ వార్డు సభ్యులు వల్లభాపురం లీలాకృష్ణ, లావు బోసు, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, చిలక రాజేష్, రాంబాబు, కేసాని శ్రీను,ఈపూరి కుమార్‌బాబు, కొత్తపల్లి సుబ్రహ్మణ్యం తదితరులున్నారు.